


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు 03


## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ



**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్జా



ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని,ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి, లోపల ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు,చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు,పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ,మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి,అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### జిల్లా కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన

# అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్ :**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసు కునట్టు జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)దీపక్ తివారి అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు పాఠశాల , బాలికల పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి సందర్శించారుఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, , వెలుతురు , నిడ ఉండేలా చర్యలు తీసు కునమన్నారు వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం విల్ చైర్లు అందుబాటు లో ఉంచామని తెలిపారు అత్యవసరమైన సమయంలో వైద్య సిబ్బంది అవసరమైన మందులతో అందుభాటులో ఉండేలా చర్యలు తిసుకుటమన్నారు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు ఇబ్బంది తలేతకుండా ప్రశంతగా ఓటు వినియోగించుకునేశీదుకు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామన్నారు ఈ సంద్భంగా పోలింగ్ కేంద్రం 12 లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి లో తన ఓటును వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐ.ఎఫ్.ఎస్ అధికారి భార్గవ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గజనంద్ పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రశాంతంగా ఓటు వినియోగించుకునేలా

# పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో గల జనకాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న పోలింగ్ సారడిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక వీల్ చైర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర వైద్య సేవలను నిమిత్తం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా

# పారదర్శకంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్



అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మల్,భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుల్స్, అభ్యర్థుల గ్యాలరీలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.

మిగితా..2లో

---

### ముగిసిన రెండవ సాధారణ మున్సిపల్ పోలింగ్

**- 5వ వార్డులో హైడ్రామా - ప్రెస్ పేరుతో హల్చల్ - బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వివాదం - 76.80 శాతం పోలింగ్ నమోదు**



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 76.80 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఓటింగ్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మిగితా..2లో

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి**
**ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్.**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రవి హైస్కూల్, ప్రిన్స్ హైస్కూల్, టీఎన్జీఓ హాల్, ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు.పోలింగ్ సరళిని స్వయంగా గమనించిన కలెక్టర్, ఓటర్లు ఎక్కువగా ఉన్న కేంద్రాల్లో ఓటింగ్ వేగంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా,









ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఓటర్లతో ఫోటోలు దిగారు. తొలిసారి ఓటు హక్కు వినియోగిస్తున్న యువతను, వయోవృద్ధ ఓటర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన రెండవ సాధారణ మున్సిపల్ పోలింగ్

**- 5వ వార్డులో హైడ్రామా**
**- ప్రెస్ పేరుతో హల్చల్**
**- బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వివాదం**
**- 76.80 శాతం పోలింగ్ నమోదు**

**మొదటి పేజీ తరువాయి...**

లక్షేట్ పేటలో మొత్తం 15 వార్డులు ఉండగా, వార్డుకు రెండు చొప్పున మొత్తం 30 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మున్సిపాలిటీ లో మొత్తం 18331 మంది ఓటర్లుండగా, వీరిలో 6727 మంది పురుషులు, 7351 మంది స్త్రీలు ఓటు వేశారు. మొత్తం 14078 ఓట్లు పోలై నట్లు




అధికారులు వెల్లడించారు. ఐదవ వార్డ్ లోని స్థానిక శిశు మందిర్ పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ఎలక్షన్ ఏజెంట్ గా ఉండి పలుమార్లు  పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి వస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా మారి తమకు అన్యాయం చేస్తున్నారని మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అదే విధంగా 14వ వార్డుకు సంబంధించి స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద కొందరు ప్రెస్ పేరుతో పదేపదే లోపలికి వెళ్తున్నారని ఫిర్యాదు రావడంతో ఎస్సై గోపతి సురేష్ వెంటనే స్పందించి అక్కడ గుమ్మిగూడిన వారిని చెదరగొట్టారు.అంతే కాకుండా సుమారు గంట వరకు ఇతరులను లోపలికి అనుమతించలేదు. 12వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. అధికార పార్టీ నాయకులు విపక్షాలను ఓటింగ్ కేంద్రాల వద్ద లేకుండా నిరోధించారనే ఆరోపణలతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సద్దుమనిగేలా చేశారు. ఐదవ వార్డులోని శిశు మందిర్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును డీసీపీ పర్యవేక్షించారు. జూనియర్ కళాశాలలోని 10, 15 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పర్యవేక్షకులు గంగాధర్ పరిశీలించారు. చిన్న చిన్న సంఘటనలు మినహా మునిసిపల్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాగా, పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి భోజన ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి. కాగా, మున్సిపాలిటీలో ఈసారి పోలింగ్ సరళి తలలు పండిన నాయకులకు కూడా అందలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ జరిగినప్పటికీ నాయకుల సేవ గుణం,నిజాయితీలకే ప్రజలు పట్టం కడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# ప్రశాంతంగా ముగిసిన

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు

**- 71. 37 % పోలింగ్ నమోదు**

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవ సారి జరిగిన సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. 14 కేంద్రాల్లో 45 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలోని 22 వార్డుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 71.37 శాతం పోలింగ్ నమోదు అయిందని అధికారులు వెల్లడించారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. మున్సిపాలిటీలో తమ పార్టీ జెండా ఎగరడం




ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడక్కడ కొన్ని చదురు మదురు సంఘటనలు జరిగినప్పటికీ పోలీసుల జోక్యంతో ఎలాంటి గొడవలు జరగలేదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఎన్నికలు ముగిసిన తర్వాత సంబంధిత ఎన్నికల అధికారులు స్థానిక సింగరేణి ఆర్కేసిఓఎ క్లబ్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్త్ నడుమ తరలించారు. ఎన్నికల సజావుగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చెయ్యండి

**మందమర్రి, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. బుధవారం ఏరియాలని కేకే 5 గని పై నిర్వహించిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు కంది శ్రీనివాస్, జంగిలి రవీందర్, రాంశెట్టి నరేందర్ లు మాట్లాడుతూ బ్రిటిష్ హయాంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని, ఇదే అమలు జరిగితే కార్మిక వర్గం సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోవడమే కాకుండా కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గ ప్రయోజనాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి సమ్మె ద్వారా తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు.

### మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా

## పారదర్శకంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులకు, మీడియా ప్రతినిధులకు టీ, టిఫిన్, భోజనం, త్రాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని






ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన వైద్యులు

**మందమర్రి, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా సేవలందిస్తున్న పిహెచ్సి వైద్యులు రమేష్ , మానస లు (పీజీ) పదోన్నతి పొందారు. పట్టణ, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు  వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన  వైద్యులు డాక్టర్ రమేష్ జనరల్ ఫిజిషియన్, మానస డెర్మటాలజిస్ట్ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన వైద్యాధికారులను పిహెచ్సి వైద్య సిబ్బంది అభినందించారు. బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ వృత్తిపరమైన ప్రయాణంలో పదోన్నతి మైలురాయి దాటడం గొప్ప విజయమన్నారు. వృత్తి  నైపుణ్యం, అంకితభావం రోగులకు మరింతగా ప్రయోజనం కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కస్తూరి గంగాధర్, ఎఎన్ఎం లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# నీటి సమస్యలు తలెత్తకుండా

## చర్యలు తీసుకోవాలి-జయలలిత

**లోకేశ్వరం సూర్య మేజర్ న్యూస్**

రానున్న వేసవికాలాన్ని దృష్టిలో గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న అన్నారు. లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధియే తన ధ్యేయమని,సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చినట్లయితే ఒక్కోక్కటిగా పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులతో చర్చించి వారి వారి అభిప్రాయాలని సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు మెంబర్లు,విడిసి సభ్యులు,  పాల్గొన్నారు.




గ్రామస్తులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలి

## ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత



మందమర్రి, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.

వాతావరణ మార్పుల మూలంగా సీజనల్ వ్యాధులను నివారించడానికి విరివిగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజారోగ్య రక్షణకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఎస్ అనిత సూచించారు. పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి, సిబ్బంది తో వైద్య కార్యక్రమాల అమలును చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతూ వాతావరణ మార్పులతో వ్యాధులు వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు ఈ సందర్భంగా సమీక్షించారు. అసంక్రమణ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ముందుగా గుర్తించి, మందులను అందించడం, అవగాహన కలిగించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలు, పాఠశాల లలో అందిస్తున్న ఆహార పదార్థాలు వివరాలను సరి చూడాలని, వంట సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలన్నారు. 100 శాతం గర్భవతుల వివరాలు నమోదు చేసి, టీకాలు ఇప్పించాలని, క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను ముందుగా గుర్తించి, మొబైల్ ఎక్రే ద్వారా మారుమూల ప్రాంతాలలో ఈ సేవలను పూర్తి చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు మనకు దేశ పౌరులుగా రాజ్యాంగం ఇచ్చిన హక్కు.
## - దానిని ఉపగించుకోవడం విధిగా మన భాధ్యత

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**



పౌరులుగా మన దేశ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు(ఆయుధం) ఓటు, అలాంటి అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఒక్కరోజు కొరకు
గుంటూరు నుంచి వచ్చి ఓటు వేసిన విద్యార్థిని ఇది ప్రతి ఒక్కరిలో రావాల్సిన చైతన్యం స్ఫూర్తి.నిర్మల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో యువత ఉత్సాహంగా ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు, విద్యార్థులు చదువు రీత్యా, బ్రతుకుతెరువుకై కొందరు సుదూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ బాధ్యత తో ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు... నిర్మల్ పట్టణం బాలాజీ వాడకు చెందిన గోనే రోషిని, పై చదువులకై గుంటూరులో మాస్టర్ మైండ్ కాలేజీలో సిఏ చదువుతతోంది...మొట్ట మొదటిసారి ఓటు హక్కు రావడంతో భాద్యతతో ఈరోజు గుంటూరునుండి బయలుదేరి వచ్చి ఓటు హక్కు వినియోగించుకుని యువతకు ఆదర్శంగా, స్ఫూర్తి గా నిలిచింది. ఇదే స్ఫూర్తితో యువత ముందుకు రావాలి భావిభారత నవసమాజ నిర్మాణానికి నాంది పలకాలి.

## పంచాయతీ'కి మంత్రివర్గం

**దస్తురాబాద్,సూర్య మేజర్ న్యూస్:**



గ్రామ పాలకవర్గం అంటే సర్పంచ్ ఒక్కడే కాదనీ, వార్డు సభ్యులందరూ సమాన బాధ్యతతో పనిచేయాలన్న దృక్పథంతో మండలంలోని రేవోజిపేట్ గ్రామంలో పాలనకు కొత్త అర్థం సృష్టిస్తూ సర్పంచ్ కోలా మహేష్ వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నారు. గ్రామ పాలకవర్గం అంటే సర్పంచ్, వార్డు సభ్యులందరూ సమాన బాధ్యతతో పనిచేయాలని వారికీ శాఖలను కేటాయించి "మంత్రులుగా' బాధ్యతలను అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కోలా మహేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామాల్లో ఐక్యత లేకపోవడం, పరస్పర ఆరోపణల వల్ల అభివృద్ధి కుంటుపట్టిన సందర్భాలను గమనించిన సర్పంచ్ కోలా మహేష్, వార్డు సభ్యులు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామమంతటికీ సేవలందించేలా ఈ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రతి సభ్యుడికి ఒక ప్రభుత్వశాఖ తరహాలో బాధ్యతలు అప్పగించి రోజువారీ పర్యవేక్షణలో ప్రజలకు మెరుగైన సేవలు దించడమే లక్ష్యంగా'గ్రామ మంత్రివర్గం" ఏర్పాటైందని. ఈ కార్యక్రమంతో పాలకవర్గంలో ఉత్సాహం పెరిగి, బాధ్యత భావం పని చేస్తారు అని అన్నారు.ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారంతో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ కోలా మహేష్ స్పష్టం చేశారు. గ్రామస్థాయిలోనే రాష్ట్ర పాలన నమూనాను అమలు చేస్తూ బాధ్యతాయుతమైన ఈ వినూత్న ప్రయత్నం ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలవాలని కోరారు.వార్డుల వారీగా శాఖలు 1వ వార్డ్. గడ్డం గంగన్న( పశు సంరక్షణ శాఖ),2వ వార్డ్ మర్రిపెల్లి నాగమణి. (వైద్య ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ),3వ వార్డ్. వంగళ వనిత. (విద్య శాఖ),4వ వార్డ్. వంగళ సాయికుమార్. (పారిశుధ్య, వ్యవసాయ శాఖ),5వ వార్డ్. బండ చంద్రయ్య (గృహ నిర్మాణ శాఖ),6వ వార్డ్. కుర్సెంగా జంగు.( గిరిజన శాఖ),7వ వార్డ్. ఎక్కాలదేవి భాగ్యలక్ష్మి ( పంచాయతీ శాఖ),8వ వార్డ్. ఏనుగుల శేఖర్ (ఉపాధి హామీ శాఖ),9వ వార్డ్. నేరెళ్ల లాస్య (విద్యుత్ శాఖ ),10వ వార్డ్. నుగురి కిషోర్ (ఉప సర్పంచ్) (త్రాగునిటీ శాఖ).

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు: ఎస్పీ.
## - జిల్లా ఎస్పీని అభినందిస్తున్న ప్రజలు.

**కాగజ్నగర్,ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.బుధవారం ఉదయం నుంచే కాగజ్నగర్ పట్టణంలోని అన్ని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి , పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను ఎఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని,పటిష్ఠమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి, విజయవంతంగా ఎన్నికలు ముగించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.మొత్తం ఎన్నికల నిర్వహణలో భాగంగా సుమారు 800 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. అదేవిధంగా 9 స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, 10 రూట్ మొబైల్ వాహనాలు నిరంతరం పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాయని తెలిపారు.పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా కొనసాగించడంతో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. కాగజ్నగర్లో 30 వార్డులు ఉండగా 64.3.2% పోలింగ్ జరిగినట్లు సమాచార శాఖ అధికారులు తెలిపారు.

## నేటి దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి : ఐప్వా జిల్లా కన్వీనర్ లక్ష్మి.

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**



ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) జిల్లా కన్వీనర్ మెంగ లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల చట్టాలను, హక్కులను కాల రాస్తున్నాయని ఆమె విమర్శించారు. కనీస వేతనాలు లేకుండా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్స్ ను తీసుకు వచ్చారని ఆమె అన్నారు. ఉత్పత్తిలో పురుషులతోపాటు మహిళల పాత్ర కీలకమైందని, సమాజ అభివృద్ధిలో మహిళలు ముందున్నారని లక్ష్మి తెలిపారు. లేబర్ కోడ్స్ అమలు అయితే మహిళలకు భద్రతలేకుండా పోతుందని, కార్మిక సంక్షేమం భద్రత కనీస వేతనాలు అమలుకావని, కార్మికుల పాలిట శాపంగా మారిన లేబర్ కోడ్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని మార్చిందని, విబి రామ్ జి పేరుతో తీసుకువచ్చిన బిల్లు అత్యంత ప్రమాదకరమైందని, కూలీల ఉపాధిని లాక్కునే దీనిని తిరస్కరించాలని, కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనాల కోసం, భద్రత కోసం, సంక్షేమం కోసం మహిళా లోకం పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
## - ఎంపీడీవో పాటిల్ జ్యోత్స్న

**వాంకిడి, ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని చిచ్చుపల్లి మరియు దొడ్డిగూడ గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పాటిల్ జ్యోత్స్న మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో మాట్లాడారు.కూలీలు ఉదయమే పని ప్రదేశానికి చేరుకోవాలని, కొలతల ప్రకారం పనులు నిర్వహిస్తే రోజుకు రూ.307/- వరకు పొందవచ్చని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. తద్వారా గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన సాధ్యమవుతుందని, పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఏపీఓ శ్రావణ్ కుమార్,దొడ్డిగూడ సర్పంచ్, క్షేత్ర సహాయకుడు ముంజం బాజీరావు పాల్గొన్నారు.



## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ అన్నారు బుధవారం మండలంలోని బూరుగూడ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సహకారంతో కలజాత బృందం చేత రైతులకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు సైబర్ మోసాలకు గురికాకూడదని,మీ ఫోన్ కి వచ్చే ఖజూని ఫైల్స్ ను ఓపెన్ చేయకూడదానరు,సైబర్ మోసాలకు గురి ఐతే వెంటనే బ్యాంక్ కి వచ్చి సంప్రదించాలని అన్నారు,అలాగే బ్యాంక్ నుండి పంట, మడిగేజ్,వ్యాపార అభివృధి,ముద్ర నుండి రుణాలను అందిస్తున్నామని,వీటిని అర్హులైన




ఖాతాదారులు తీసుకొని వాటిని సద్వినియోగం.చేసుకోవాలని అన్నారు,తీసుకున్న రుణాలను సమయానికి చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్ లు ప్రశాంత్,సంజీవ్,నాయకులు మేకర్తి లక్ష్మణ్,శ్రీనివాస్,గోపాల్,మల్లయ్య,రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముసలమ్మ గుట్ట శివాలయం
## జాతర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

ప్రసిద్ధ ముసలమ్మ గుట్ట శివాలయంలో నిర్వహించనున్న వార్షిక జాతర మహోత్సవాల పోస్టర్‌ను బుధవారం స్థానిక ఎస్ఐ ఇస్లావత్ నరేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర వేడుకలు భక్తి, ఆనంద వాతావరణంలో, శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ నెల 14 తేదీ నా మొదలై 15, 16 తేదీలలో జాతర మహోత్సవాలు వైభవంగా జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన సేవలు నిర్వహించనున్నారు. 15వ తేదీన భాగవత కార్యక్రమం నిర్వహించబడనుండగా, ప్రముఖ కళాకారుల ద్వారా ఆధ్యాత్మిక గానాలు, ప్రవచనాలు భక్తులను అలరించనున్నాయి.16వ తేదీన డాన్స్ ప్రోగ్రాం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. స్థానిక కళాకారులు, యువతులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. అదనంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదం అందించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. జాతరను విజయవంతం చేయడానికి గ్రామస్థులు అందరూ సహకరించాలని ఎస్ఐ నరేష్ పిలుపునిచ్చారు. ముసలమ్మ గుట్ట శివాలయ జాతర ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షిస్తూ భక్తి భావాన్ని, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఈసారి కూడా జాతర మరింత భవ్యంగా, భక్తి ప్రేరణతో సాగాలని కర్జవెల్లి ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

